## జీవితాలను నాశనంచేసే రేప్ జీవితాలను ఎలా నిలబెట్టింది?

# సేఫ్ రేప్




ఆ మధ్యాహ్నం నగరం ఉలిక్కిపడింది.

అక్కడక్కడా ఆర్.డి.ఎక్స్ బాంబులు పడినా చలించని నగరం ఆ మధ్యాహ్నం వులిక్కిపడింది.

నగరం నడిబొడ్డులో వున్న సెక్రటేరియట్‌లో ఎవరూ వూహించనిది జరిగింది.

రాష్ట్రానికి మెదడులాంటి సెక్రెటేరియట్‌లో, మధ్యాహ్నం అందరూ 'లంచ్' చేస్తున్న సమయంలో

ఉద్యోగులంతా బయట క్యాంటీన్లలోను, లాన్లలోను, బయట తిరుబడిగా, రాజకీయాలగురించి, జీతాలగురించి మాట్లాడుకుంటున్న సమయంలో

జాయింట్ సెక్రటరీ రాజ్‌పాల్, ఐ.ఏ.ఎస్ గదిలో ఒక అబల ఆర్తనాదం.

పరుగుపెట్టిన మొదటి జత కళ్లకు కనపడిన దృశ్యం.

రోజా ఏడుస్తూ — మోకాలిమీద తల పెట్టుకుని రాజ్‌పాల్ గదిలో ఓ మూల.


నలిగిన డ్రెస్సు సరిచేసుకుంటూ — రాజ్‌పాల్ — చిత్తర చూపులు చూస్తూ.

రోజా కట్టుకున్న చిలకాకుపచ్చ రంగు చీర అస్తవ్యస్తంగా వుంది. వంగపండు రంగు రవిక అక్కడక్కడా చినిగిపోయి వుంది. కేన్‌టీన్ టీకప్పులు కడిగే ఎనిమిదేళ్ల కుర్రాడు అరిచాడు — బాప్‌రే! రేప్ జర్గింది.

రాజ్‌పాల్ పి.ఏ రోజా. రిఫ్రిజిరేటర్‌లో పెట్టిన బొండుమల్లెలా ముద్దుగావుంటుంది.

రాజ్‌పాల్ ఐ.ఏ.ఎస్ రాజస్థాన్‌నుంచి రాష్ట్రానికి బదిలీ అయి వచ్చాడు. తెలుగువాడే.

ఎవరో పోలీసులకు ఫోన్ చేశారు.



రోజాకి పెళ్లయింది. భర్త వ్యవసాయ పరికరాలు అమ్మే ఓ షాపులో పనిచేస్తున్నాడు.

అరగంటలో రోజా భర్త సత్యనారాయణ "సీన్ ఆఫ్ ది క్రైమ్"కు వచ్చాడు.

భర్తను చూడగానే రోజా "ఏమండీ..." అంటూ అతని దగ్గరకు వచ్చింది.

సత్యనారాయణ కళ్లు ఎర్రబడ్డాయి. "ఒరే! ఎంత పనిచేశావురా" అంటూ

టేబులుమీద వున్న పేపర్ వెయిట్ రాజ్ గోపాల్ మీద విసిరాడు. గురితప్పి అది కిటికీ అద్దాలనుపగలగొట్టుకుంటూ క్రిందపడింది.

అక్కడున్న పోలీసులు సత్యనారాయణను గట్టిగా పట్టుకున్నారు.

"ఏం జరిగిందో చెప్పమ్మా" — ఎఫ్ఐఆర్ రాసుకుంటూ అన్నాడు పోలీస్ ఎస్.ఐ.

"అందరూ లంచ్ కెళ్లారు... నేను లంచ్ కి బయటకు వెళ్లాను. ఇంటినుంచి టిఫిన్ తెచ్చుకున్నాను. అది తిందామని అనుకునేలోపల ఈయన (రాజ్ పాల్ ని చూపిస్తూ) పిలిచాడు. పి.ఏ.లను ఆడ్ టైమ్స్ లో పిలవడం మామూలే.

లోపలకు వెళ్లాను... నా వెనకే గది తలుపు వేశాడు.

"ఎందుకు తలుపు వేస్తున్నారు" అని అడిగాను... ఈయన వచ్చినప్పటినుంచి చూస్తున్నాను... నన్ను తాకాలని ప్రయత్నించడం ఏదో వంకతో నన్ను తనతో బయటకు తీసుకెళ్లాలని ప్రయత్నించడం... ఒకసారి అల్మైరా దగ్గరుండగా బలంగా వెనకనుంచి కౌగలించాడు. నేను కోపంగా చూసేసరికి, 'సారీ! అలమరాలోనుంచి పైలు తీస్తుంటే అనుకోకుండా జరిగింది.' అని సంజాయిషీ ఇచ్చాడు. సరే — ఈరోజు —

నా ప్రశ్నకు అతను నవ్వుతూ చూశాడు

"రోజా! నన్ను చంపకు. ఈ కోత నేను భరించలేను. నిన్ను పొందకుండా ఇక ఈ జీవితాన్ని సాగించలేను. ఒక్కసారి నిన్ననుభవిస్తే ఆ తర్వాత ఏమైనా ఫర్వాలేదు. ఐ డోన్ట్ కేర్" రోజా చెప్పడం ఆపి పెద్దపెట్టున ఏడ్చింది. ఎస్.ఐ అనునయంగా అన్నాడు. "ఇదే ముఖ్యమైన విషయం. ఏం చేశాడో వివరంగా చెప్పు..."

"నా చేతుల్ని తన చేతుల్తో బంధించాడు. అతన్ని ఎదిరించడానికి నా బలం చాలలేదు. నా బట్టలు లాగేశాడు. క్షణా... నన్ను... నన్ను..."

"వివస్త్రను చేశాడా? ఎస్.ఐ అందించాడు.

"ఇక చాలు వివరాలు" కోపంగా అరిచాడు సత్యనారాయణ. ఇన్స్పెక్టర్ తన రిపోర్టు ముగించి అన్నాడు — "అమ్మా, మీరు డాక్టరు పరీక్ష చేయించుకోవాలి... నేను ఫోను చేశా... మీరు వెళ్లండి... రాజ్ పాల్ గారూ మీ స్టేట్ మెంట్—"

రాజ్ పాల్ కళ్లు చింతనిప్పుల్లా వున్నాయి.

"ఇన్స్పెక్టర్ మీరు నమ్ముతారా? బాధ్యతగల ఆఫీసర్ని. నాకు అందమైన భార్య — ఇద్దరు పిల్లలూ వున్నారు!"

"రేప్ చేయాలనుకున్నవాడికి ఇవి అంటకాలు కావు" సత్యనారాయణ కోపంగా అన్నాడు.

ఎస్.ఐ చిరాగ్గా అన్నాడు. "నేను పని చేసుకోవాలి — మీ వాదన ఆపండి"

"ఈ రోజాను నేనేమీ అర్థించలేదు. తనే తన తళుకు బెళుకులతో దగ్గరవాలని చూసింది. తన భర్త చిన్నకొట్లో పనిచేస్తున్నాడని, అతనికి కుదురైన ఉద్యోగం లేదని, నన్ను నా పలుకుబడి వుపయోగించి మంచి ఉద్యోగం ఇప్పించమని అడిగింది. అలా చేస్తే, ఏది అడిగినా ఇస్తానంది... 'ఏది అడిగినా' అని వత్తిపలికి దాని అర్థం నాకు తెలిసేటట్టుగా ప్రవర్తించిందికూడా... నా

తప్పేం లేదు''

''అది కోర్టు చెపుతుంది. మీ తప్పుందో లేదో ఇక్కడ తేలదు. సాక్ష్యాధారాలనుబట్టి వుంటుంది. రోజా కంప్లయింట్ ఇచ్చింది కాబట్టి, మిమ్మల్ని కష్టడీలోకి తీసుకుంటున్నా''

రాజ్‌పాల్ అదోరకంగా నవ్వి అన్నాడు.

''నీకు రూల్సు తెలియవనుకుంటా. నన్ను అరెస్టు చేయాలంటే పి.ఎం పర్మిషన్ కావాలి.

☆ ★ ☆

మర్నాడు ఈ వార్త రాష్ట్రంలో భగ్గుమంది. ఢిల్లీలో ప్రధానివరకు వెళ్లింది. ఇది మామూలు రేప్‌కేసు కాదు. దేశానికి మేధస్సుగనిలాంటి ఐ.ఏ.ఎస్ ఆఫీసర్‌లలో ఒకరి కేసు.

ప్రతిపక్షాలు గబగబా ఎంక్వయిరీ చేశాయి. వెనుకబడ్డమహిళపై అగ్రవర్ణాల జులుం అన్న పాయింటు అందరికీ ఆప్యాయమైనది. కాని రాజ్‌పాల్‌దీ, రోజాదీ ఒకటే కులం అవడంతో నిరాశపడ్డారు. కొందరు రాజ్‌పాల్ పేరుచూసి తెలుగు ఆడపడుచుల గౌరవం అన్న యాంగిల్‌లోలేవనెత్తబోయి రాజ్‌పాల్ తెలుగువాడని తెలియడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు.

ఆఫీసర్ల క్లబ్బు ఈ విషయం చర్చించింది.

ఆ మర్నాడు రాజధానిలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. మహిళలది. రాజ్‌పాల్‌ని గవర్నమెంట్ షీల్డ్ చేస్తోంది.

అతన్ని వెంటనే అరెస్టు చెయ్యాలి!!


అతన్ని అరెస్టుచేయడానికి పర్మిషన్ ఇంకా ఇవ్వలేదు. ఎందుకు? వివాదాలు — అట్టులు — మైకు పోట్లు.

రాజపాల్ డిపార్ట్‌మెంట్ — సి.ఎం.కి నోట్ పంపింది.

''రాజపాల్‌ను అరెస్టు చెయ్యవద్దు. మచ్ సీరియస్ క్రైమ్స్ ఇన్‌వాల్వ్‌డ్'' అని.

రాజపాల్ ఇంకా తీవ్రమైన నేరాలుచేశాడా? మరి ఇన్నాళ్లా

## సరికొత్త స్మగ్లింగ్



కూటికోసం కోటి విద్యలు అన్నట్లు — ప్రస్తుతం స్మగ్లర్లు స్మగ్లింగ్‌కోసం శతకోటి విద్యల్ని నేర్చుకుంటున్నారు. అలాంటి ఓ సరికొత్త స్మగ్లింగ్‌ను ఈ మధ్యన అమెరికాలోని కెన్నెడీ ఎయిర్‌పోర్ట్‌లో గుర్తించారు. కెనడానుంచి అమెరికాకు విమానంలో వచ్చిన ఓ కుక్కమీద అనుమానం వచ్చి ఎక్స్‌రే తీయగా దాని కడుపులో రెండు కిలోల 'కొకైన్' అనే మత్తుపదార్థం పది ప్యాకెట్లలో వున్నట్లు గుర్తించి, ఆ కుక్కని తీసుకుని వెళ్లడానికి వచ్చిన వ్యక్తిని అరెస్టు చేశారట! మాశారా... స్మగ్లింగ్‌కోసం జంతువుల్నికూడా చంపడానికి సిద్ధపడ్డారన్నమాట ఆ కిరాతకులు!

— జూపిటర్

ఎందుకూరుకున్నారు?

ఆ సాయంత్రం ప్రెస్‌మీట్‌లో సి.ఎం. డిక్లేర్ చేశాడు. "రాజపాల్‌ని అరెస్టు చేయుడానికి ఆర్డర్సు వేశాను"

డిపార్ట్‌మెంటల్ నోట్ తిప్పి పంపబడింది. రాజపాల్ కేసు ఇప్పుడు పబ్లిక్ కేసు. డిపార్ట్‌మెంటల్ కేసు తీరిగ్గా చూసుకోండి.

లేబరేటరీలనుంచి రిపోర్టులు అందాయి. వీర్యపరీక్ష, గోళ్ల పరీక్ష, బట్టలు — 'పాజిటివ్' రిజల్టు ఇచ్చాయి.

రాజపాల్ డిఫెన్స్ లాయర్ ఇలా వాదించాడు.

"ఈ లేబరేటరీ టెస్టులు 'పాజిటివ్' అయినంత మాత్రాన నా క్లయింట్ నేరం రుజువుకాదు. నా క్లయింట్‌కు, రోజాకు ముందునుండే సెక్సువల్ సంబంధాలున్నాయి. శీలంలేని రోజా, నా క్లయింట్ దగ్గర్నుంచి ఎన్నో సహాయాలు పొందింది. అతన్ని ట్రేప్ చేయాలని ఈ 'రేప్' ఆట ఆడమని ప్రోత్సహించింది. గుడ్డిగా నమ్మిన నా క్లయింట్‌ను తెలివిగా ఈ కేసులో ఇరికించింది"

ఈ వాదన విన్న జడ్జి, బోనులో వున్న రోజాను చూశాడు. మూర్తీభవించిన శోకంలా వున్న రోజాను చూసి తల అడ్డంగా తిప్పాడు. 'నో' అన్నాడు గొణుక్కుంటూ.

వెరిడిక్ట్ 'గిల్టీ' —

పోలీసువాను దగ్గరకు వెడుతూ రాజపాల్ అరిచాడు — రోజాను చూస్తూ —

"పాతకీ — నా జీవితాన్ని నాశనం చేసావు. రేప్‌కి అజన్మ శిక్ష వుండదు. కళ్లు మూసి తెరిచేలోపల నేను బయట వుంటా — అప్పుడు నిన్ను బతకనివ్వను"

ఆ మాటలు అక్కడున్న పాత్రికేయులు విన్నారు.

"జైలునుంచి బయటకు వచ్చిన తర్వాత రాజపాల్ కత్తికి రోజా బలి" అన్న చిత్రమైన కాప్షన్స్‌తో వార్త వ్రాశారు.

ఆ సాయంత్రం ముఖ్యమంత్రితో ఆ డిపార్ట్‌మెంటల్ హెడ్ కలిశాడు.

"రాజపాల్ గురించి కొత్త విషయాలు తెలిశాయి. అతను ప్రభుత్వపు డబ్బు ఆరుకోట్ల దాకా లెక్క తేల్చలేదు"

"అతను జైలులో వున్నాడు" మీటింగ్‌లో ఒకరన్నారు.

"చాలా ట్రైబరీ కేసులున్నాయి రాజ్‌పాల్‌మీద. ఈ రేప్‌కేస్ సముద్రంలో కాకిరెట్ట"

ఆ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోబడ్డది.

రాజ్‌పాల్ ఇల్లు రెయిడ్ చేయాలి. సీక్రెట్ ఇన్ఫర్మేషన్ పోనయింది. సిపిబికి — సిబిఐకి.

ఆ తెల్లవారుజామున రాజ్‌పాల్ ఇంట్లో, అతని బంధువుల ఇంట్లో 'సమైల్ టోనియన్ రైడ్స్' జరిగాయి. ఎవరింట్లోనూ ఏమీ దొరకలేదు. పోలీసులు ఒక ఇల్లు వెతకడం మర్చిపోయారు. ఆ ఇంట్లో ఆరుకోట్ల విలువైన బంగారం పాత ఇనుప పెట్టెలో వుంది.

☆ ★ ☆

రాజ్‌పాల్ జైలులో వుండగా—

ఎన్నికలొచ్చాయి.

పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం వచ్చింది.

కాలచక్రపు కర్కశమైన కోరల్లో, గతం విలవిల్లాడుతూ కూలిపోయింది.

రాజ్‌పాల్‌సంగతి అందరూ మర్చిపో

యూరు.

రోజా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వెళ్ళిపోయింది. ఎక్కడికి వెళ్ళిందో ఎవరికీ తెలీదు.

శిక్షాకాలంలో రాజ్ పాల్ సమాధిలో యోగిలా మారాడు. 'తథ్యమనుకున్నది జరగక మానదు' అన్న మానసిక స్థితిలో వున్నట్టు, అతన్ని చూసిన ఎవరికైనా అర్థమవుతుంది.

విడుదలైన రోజున జైలర్ అన్నాడు.

"మనం మళ్ళీ ఇక్కడ కలవకూడదు."

"అది నేను గేరంటీ ఇవ్వలేను..."

జైలర్ ఉలిక్కిపడ్డాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌కి ఫోన్‌చేసి చెప్పాడు.

"రాజ్ పాల్ విడుదలయ్యాడు. చితికిపోయిన జీవితం ఇచ్చిన వైరాగ్యంలోంచి రోజాను చంపాలన్న కోరిక కనుపించింది. అతని మాటల్లో"

ఆర్డర్స్ ఇష్యూ అయ్యాయి.

"ఫాలో రాజ్ పాల్..."

☆ ★ ☆


రాజ్ పాల్ తన పాత ఇంటికి వెళ్ళాడు. అతని భార్య ఇద్దరు పిల్లల్నీ తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. ఎప్పుడో ఒకరిద్దరు పరిచయస్థులు అతన్ని చూసి ముఖాలు తిప్పుకున్నారు. రోజా పాత ఇంటికి వెళ్ళాడు. ఇద్దరి ముగ్గురితో మాట్లాడాడు. ఆ సాయంత్రం రైలెక్కి దక్షిణ దిక్కుగా వెళ్ళిపోయాడు. అతన్ని ఫాలో అవుతున్న ఇన్స్‌పెక్టర్ అదే రైలెక్కాడు.

మర్నాడు ఉదయాన్నే రాజపాల్ రైలు దిగి, బయట వున్న కుళాయి దగ్గర ముఖం కడుక్కుని పట్నంలోకి నడిచాడు.

నాలుగైదు వీధులు దాటి ఒక హోటల్ ముందు ఆగాడు. హోటల్ పేరు సత్యనారాయణ కేఫ్...

రాజపాల్‌ను అనుసరిస్తున్న పోలీసు గుర్తుపట్టాడు. రోజా భర్త సత్యనారాయణ నడుపుతున్న చిన్న హోటలది.

రాజపాల్ బయటకు వచ్చాడు. అతన్ని



సత్యనారాయణ చూసినట్టు లేదు.

ఆ రాత్రి రాజపాల్, సత్యనారాయణ ఇంటి వెనకవైపు తచ్చాడుతుంటే పోలీసు అతని వెనకే వెళ్లాడు.

రాజపాల్ దొడ్డితలుపు తీసుకుని లోపలికి వెళ్లాడు. లోపల్నుంచి ఆవేశంగా మాటలు.

పోలీసు వేగంగా ఆ ఇంట్లో ప్రవేశించ బోయి, రాజపాల్ మాటలువిని ఆగిపోయాడు.

"రోజాను చంపాలని నాకు శిక్షపడినరోజు అనుకున్నాను. జైలులో తిరిగ్గా ఆలోచిస్తే నా ఆలోచన తప్పనిపించింది. నాకూ వయసు మళ్లుతోంది. ఉద్యోగం లేదు"

సత్యనారాయణ అంటున్నాడు — "జరిగిపోయింది తల్చుకుంటే నాకూ వింతగానే వుంది. మీకు శిక్ష పడిన తర్వాతే రోజా రాజీనామా చేసింది. నా ఉద్యోగమూ పోయింది. కడుపు చేతపట్టుకుని ఇక్కడకు వచ్చాం. చిన్న హోటలు పెట్టుకుని కాలక్షేపం చేస్తున్నాం. మీ పరిస్థితి చూస్తే మాకన్నా అధ్వాన్నంగా వుంది"

రోజా అంది — "తప్పు ఎవరిదైనా ఎక్కువ శిక్షే పడింది"

పోలీసు వెనక్కి తిరిగి వెళ్లిపోయాడు. తన రిపోర్టులో పొయిటిక్‌గా ఇలా రాశాడు.

"ఉడుకు తగ్గిన రక్తానికి ఆఖరి మజిలీ శాంతి, సహనం. ఇక రాజపాల్ ప్రమాదకరమైన వ్యక్తి కాదు" అని.

☆ ★ ☆

ఆ రాత్రి అక్కడే గడిపాడు రాజపాల్.

"నేను ఇచ్చిన ఆరుకోట్లు బంగారంగా మార్చి నీ దగ్గర పెట్టుకున్నందుకు నా కృతజ్ఞతలు...." అన్నాడు రాజపాల్ రోజా, సత్యనారాయణలతో గుసగుసగా.

"ఊరికే చేశామా? దాన్లో పది శాతం మాకిస్తున్నారుగా..."

"ఎంత అవమానం రోజాకి"

"మీకుమాత్రం జైలుశిక్ష"

"నేరానికి శిక్ష వుంటుందని తెలుసు — శిక్షకు బహుమానం వుంటుందని ఇప్పుడే తెలిసింది. ఆరుకోట్లు కావాలంటే ఈ మాత్రం త్యాగం చెయ్యాలి"

రోజా, సత్యనారాయణ, రాజపాల్ పక్కున నవ్వారు.

ఆర్నెల్ల తర్వాత రాజపాల్ భార్య, మైకామైన్స్ లీజుకు తీసుకుంది ఐదుకోట్ల రూపాయలకు.

సత్యనారాయణ ఓంక్స్ ఎ.సి హోటలు కొత్తగా పట్టణం సెంటరులో వెలిసింది.

★ ★ ★